

ప్రత్యేక ఆరోగ్య అవసరాలు ఉన్న పిల్లలు మరియు యువత

www.doh.wa.gov/cyshcn

Washington State Department of HEALTH

# COVID-19 వ్యాక్సిన్ సమాచారం మరియు ఫ్లూ వ్యాక్సిన్ సమాచారం

## సంరక్షకుల కోసం సమాచారం

ప్రత్యేకించి, Children and Youth with Special Health Care Needs (CYSHCN, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవసరాలు ఉన్న పిల్లలు మరియు యువత)కు వ్యాక్సిన్ ఇవ్వడం చాలా ముఖ్యం. ఎందుకంటే, COVID-19 మరియు ఫ్లూ కారణంగా వీళ్లు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, వాళ్లకు అంతర్లీన ఆరోగ్య సమస్యలు ఉంటాయి, అంతేకాదు వాళ్లు ఆరోగ్య సంరక్షణ ప్రదాతల దగ్గరికి ఎక్కువగా వెళ్తూ ఉంటారు. అలాగే, మాస్కులు ధరించడం, చేతులు కడుక్కోవడం మరియు ఇతరులకు సురక్షిత దూరంలో ఉండడం వీళ్లకు ఇబ్బందిగా ఉండొచ్చు.
అందుకే, 6 నెలలు ఆపైబడిన ప్రతి ఒక్కరికీ COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సినేషన్ వేయించాలని Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) మరియు American Academy of Pediatrics (అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్) సిఫార్సు చేస్తున్నాయి.

### COVID-19

- 6 నెలలు ఆపైబడినవారికి Pfizer COVID-19 వ్యాక్సిన్ సిఫార్సు చేస్తున్నారు.
- 6 నెలలు ఆపైబడినవారికి Moderna COVID-19 వ్యాక్సిన్ సిఫార్సు చేస్తున్నారు.
- 12 ఏళ్లు ఆపైబడినవాళ్లకు Novavax COVID-19 వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుంది.
- ఇవి ఎంతో సురక్షితమైనవి, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుండి పిల్లలను మరియు యువతను సమర్థవంతంగా రక్షిస్తాయి.

### ఫ్లూ

- ఇంజెక్షన్ రూపంలో ఇచ్చేవి: 6 నెలల నుండి 64 ఏళ్లవాళ్లు ఫలానా బ్రాండ్ ఫ్లూ వ్యాక్సిన్ మాత్రమే తీసుకోవాలనే సిఫార్సులేవీ లేవు. 2023-24కు చెందిన ఫ్లూ వ్యాక్సిన్లు అన్నీ నాలుగు జాతుల ఇన్ఫ్లూయెంజా వైరస్‌ల నుండి రక్షణ అందిస్తాయి. ప్రస్తుతం ఎక్కువగా వ్యాప్తిలో ఉన్న వైరస్ జాతుల మీద పనిచేసేలా వ్యాక్సిన్ మిశ్రమాన్ని ప్రతి సంవత్సరం అప్‌డేట్ చేస్తుంటారు.
- ముక్కు ద్వారా స్ప్రే చేసేవి: సజీవ వైరస్‌ని బలహీనం చేయడం ద్వారా రూపొందించిన వ్యాక్సిన్ ఇది. 2 ఏళ్ల నుండి 49 ఏళ్లవారి కోసం దీన్ని ఆమోదించారు. గర్భిణీలు, రోగనిరోధక శక్తి క్షీణించినవాళ్లు, వయోవృద్ధులు మరియు కొన్ని వైద్య సంబంధిత గాయాలు ఉన్నవారి కోసం దీన్ని సిఫార్సు చేయడంలేదు.
- అధిక మోతాదు మరియు అనుబంధ పదార్థాలు కలిపినవి: ఒక పటిష్టమైన వ్యాధినిరోధక ప్రతిస్పందనను సృష్టిస్తుంది. 65 ఏళ్లు ఆపైబడినవాళ్ల కోసం సిఫార్సు చేస్తున్నారు.

## పిల్లలకు వ్యాక్సిన్ ఎందుకు వేయించాలి?

వ్యాక్సిన్ వేయించడం వల్ల పాఠశాలలో మరియు స్నేహితులతో మరియు కుటుంబ సభ్యులతో ఉన్నప్పుడు పిల్లలు సురక్షితంగా ఉంటారు. వ్యాక్సిన్ వేయించిన పిల్లలకి COVID-19 సోకితే, వాళ్లు తీవ్రంగా జబ్బుపడే, ఆసుపత్రిలో చేరే లేదా చనిపోయే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది.

- COVID-19 ఇన్ఫెక్షన్‌కి గురైన పిల్లల్లో "దీర్ఘకాలిక COVID-19"తో సహా, స్వల్ప- మరియు దీర్ఘ-కాలిక ఆరోగ్య సమస్యలు (ఆంగ్లంలో) వచ్చే అవకాశం ఉంది. మల్టీసిస్టమ్ ఇన్ఫ్లమేటరీ సిండ్రోమ్ (MIS-C) (ఆంగ్లంలో) లాంటి కొన్ని సమస్యలు తీవ్రం కావడంతో పాటు హాస్పిటల్‌లో చేరాల్సి రావచ్చు. చివరకు మరణానికి కూడా దారితీయవచ్చు. కాబట్టి, పిల్లలను ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉంచడానికి వ్యాక్సినేషన్ అనేది ఒక ఉత్తమ మార్గం.
- ఫ్లూ సోకిన పిల్లల్లో గుండె సమస్యలతో పాటు స్వల్ప మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కూడా రావచ్చు.

కాబట్టి, పిల్లలను ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉంచడానికి వ్యాక్సినేషన్ అనేది ఒక ఉత్తమ మార్గం.

## CYSHCNకి తీవ్రమైన COVID-19 మరియు తీవ్రమైన ఫ్లూ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు

ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవసరాలు ఉన్న లేదా కొన్ని వైద్య పరిస్థితులు ఉన్న (ఆంగ్లంలో) పిల్లలు COVID-19 లేదా ఫ్లూ బారిన పడినప్పుడు వాళ్లకు తీవ్రంగా జబ్బుచేసే అవకాశం ఉంది. శ్వాసకోశ వ్యాధుల నుండి పిల్లలను రక్షించే విషయంలో వ్యాక్సినేషన్ అనేది ఒక కీలక మార్గంగా ఉంటుంది.

పిల్లలు ఉండే ఇంట్లో, ఇంట్లోనివాళ్లు పూర్తి స్థాయిలో వ్యాక్సిన్లు మరియు బూస్టర్లు వేయించుకోవడం వల్ల కూడా పిల్లలకు రక్షణ కల్పించగలుగుతారు. అంటే, తల్లిదండ్రులు మరియు సంరక్షకులు కూడా వ్యాక్సిన్లు వేయించుకోవడం చాలా అవసరం.

## CYSHCNకి COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు సురక్షితమైనవి

అంతర్లీన వైద్య పరిస్థితులు ఉన్న పిల్లలు మరియు వయోజనులు కూడా COVID-19 వ్యాక్సిన్ వేయించుకోవచ్చు.
రెండు వ్యాక్సిన్‌లలో ఉపయోగించే పదార్థాల్లో దేనివల్లనైనా గతంలో ప్రాణాంతక ప్రతిచర్య (ఎపి పెన్ అవసరమయ్యే ప్రతిచర్య) ఎవరికైనా వస్తే, అలాంటివాళ్లు మాత్రమే వ్యాక్సిన్ తీసుకోకూడదు.

- COVID-19 వ్యాక్సిన్‌లోని పదార్థాలు (ఆంగ్లంలో)
- ఫ్లూ వ్యాక్సిన్‌లోని పదార్థాలు (ఆంగ్లంలో)

వ్యాక్సిన్ వల్ల వచ్చే సమస్యల కంటే ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. వ్యాక్సిన్‌కి సంబంధించి మీకు ప్రశ్నలు లేదా ఆందోళనలు ఉంటే, మీ చిన్నారి ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో మాట్లాడండి.

## దుష్ప్రభావాలు

వ్యాక్సిన్ దుష్ప్రభావాల వల్ల వచ్చే ప్రమాదాలతో పోలిస్తే COVID-19 లేదా ఫ్లూ కారణంగా వచ్చే ఆరోగ్య సంబంధిత ప్రమాదాలే ఎక్కువ. వ్యాక్సిన్ వేయించిన తర్వాత, పిల్లల్లో కొన్ని దుష్ప్రభావాలు కనిపించడం సహజం. సర్వసాధారణ దుష్ప్రభావాలు:

- చేయి నొప్పి పెట్టడం
- కండరాల నొప్పులు
- అలసట
- తలనొప్పి
- జ్వరం
- చలి

మీ పిల్లల్లో దుష్ప్రభావాలు కనిపించినప్పుడు వారిని మరింత సౌకర్యవంతంగా ఉంచడం కోసం ఏమి చేయాలో మీ చిన్నారి ఆరోగ్య సంరక్షణ ప్రదాతని అడిగి తెలుసుకోండి. నిశ్శబ్దంగా ఆడే పరిస్థితులు కల్పించడం ద్వారా కూడా వాళ్లు సౌకర్యంగా ఉంటారు. చాలావరకు దుష్ప్రభావాలు ఒకట్రెండు రోజుల్లో తగ్గిపోతాయి.

గతంలో ఇతర వ్యాక్సిన్ల వల్ల తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్యలు వచ్చినప్పటికీ, మీరు మీ చిన్నారికి COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్ వేయించవచ్చు. వ్యాక్సిన్ వేయించిన తర్వాత వచ్చే తక్షణ ప్రతిచర్యలను గమనించడం కోసం దాదాపు 30 నిమిషాలు అక్కడే వేచి ఉండమని ఆరోగ్య సంరక్షణ ప్రదాత వారిని కోరతారు.

రెండిట్లో ఏ వ్యాక్సిన్ కారణంగానైనా తీవ్రమైన ప్రతిచర్య కనిపించే ప్రమాదం చాలా తక్కువ. వ్యాక్సిన్ వేయించిన తర్వాత కనిపించే తీవ్రమైన దుష్ప్రభావాల ప్రమాదంతో పోలిస్తే, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ తర్వాత వచ్చే తీవ్రమైన రోగ లక్షణాల ప్రమాదమే ఎక్కువగా ఉంటుంది. COVID-19 వ్యాక్సినేషన్ కారణంగా వచ్చే అవకాశం ఉన్న తీవ్రమైన దుష్ప్రభావాల గురించి ఇక్కడ తెలుసుకోండి:

COVID-19 వ్యాక్సిన్ (ఆంగ్లంలో)

ఫ్లూ వ్యాక్సిన్ (ఆంగ్లంలో)

**COVID-19 వ్యాక్సిన్ వేయించుకున్న తర్వాత మీకు అత్యవసర వైద్య పరిస్థితి ఎదురైతే, వెంటనే 9-1-1కు కాల్ చేయండి.**

## నా చిన్నారికి ఏవిధంగా వ్యాక్సిన్ వేయించవచ్చు?

COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు వేస్తారా అని మీ శిశు వైద్యుడిని అడగండి. వాళ్లు వేయకపోతే, మీరు మా వ్యాక్సిన్ లొకేటర్ (ఆంగ్లంలో) ఉపయోగించవచ్చు.

## వసతుల కోసం అభ్యర్థన

మీరు అపాయింట్‌మెంట్ తీసుకున్నప్పుడు లేదా వ్యాక్సినేషన్ కేంద్రానికి వచ్చినప్పుడు, మీ పిల్లలకి అదనపు సహాయం అవసరమైతే సిబ్బందికి తెలియజేయండి. ఉదాహరణకు, వాళ్లు మాస్క్ ధరించలేకపోవచ్చు లేదా వ్యాక్సినేషన్ తర్వాత కూర్చొని వేచివుండలేకపోవచ్చు. ప్రకాశవంతమైన లైట్లు, సందడిగా ఉండే గదులు వారిని ఇబ్బందిపెడుతుండవచ్చు. మీరు ఈ వసతుల కోసం అభ్యర్థించవచ్చు:

- వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూర్చొనే బదులు అటూ ఇటూ తిరిగే అవకాశం ఉండడం.
- ప్రొవైడర్ మీ కారు వద్దకే వచ్చి, మీ చిన్నారికి వ్యాక్సిన్ వేయడం.
- అపాయింట్‌మెంట్ సమయంలో మీ చిన్నారి ఇష్టపడే ఒక తోడు ఉండడం.
- జనాలకు దూరంగా, నిశ్శబ్దంగా ఉండే గదిలో మీ చిన్నారికి వ్యాక్సిన్ వేయించడం.

## మరింత సమాచారం నాకు ఎక్కడ లభిస్తుంది?

యువతకు వ్యాక్సిన్ వేయించడం గురించిన తాజా సమాచారం కోసం:

COVID-19 కోసం దీనిని చూడండి: VaccinateWA.org/Kids

ఫ్లూ కోసం దీనిని చూడండి: Flufreewa.org (ఆంగ్లంలో)

ఇతర వనరులు:

- మహమ్మారి సమయంలో CYSHCNని సంరక్షించడం (ఆంగ్లంలో) గురించి American Academy of Pediatrics నుండి మార్గదర్శనం.
- వైకల్యాలతో ఉండేవాళ్ల (ఆంగ్లంలో) కోసం CDC వారి ఫ్లూ సమాచారం మరియు మద్దతు.
- Lucile Packard Foundation నుండి CYSHCN కోసం COVID-19 వనరులు (ఆంగ్లంలో).
- Informing Families (ఉపదేశాన్నిచ్చే కుటుంబాల) నుండి COVID-19 సమాచారం మరియు మద్దతు (ఆంగ్లంలో).
- ఫ్లూ నుండి పిల్లలను/ఫ్లూతో ఉన్న పిల్లలను రక్షించి, వారిని చూసుకోవడానికి తల్లితండ్రులకు ఫ్లూ మార్గదర్శనం (ఆంగ్లంలో).
- వ్యాక్సిన్ గురించి మీ చిన్నారికి లేదా యువతకు సమాచారం అందించడంలో Department of Health వారి COVID-19 వ్యాక్సిన్ కమ్యూనికేషన్ కార్డ్ (ఆంగ్లంలో) మరియు Center for Dignity in Healthcare for People with Disabilities' (సెంటర్ ఫర్ డిగ్నిటీ ఇన్ హెల్త్‌కేర్ ఫర్ పీపుల్ విత్ డిసేబిలిటీస్ వారి) సోషియల్ స్టోరీ (ఆంగ్లంలో) మీకు సహాయపడతాయి.
- **BLIND COVID Access** ఫోన్ లైన్ (360-947-3330) ఉపయోగించి అంధులు మరియు దృష్టి లోపం ఉన్నవాళ్లు COVID-19 సంబంధిత వనరులను చూడడానికి సంబంధించిన ప్రశ్నలు అడగవచ్చు. BLINDCOVID.com (ఆంగ్లంలో) అనేది వ్యాక్సినేషన్ టెస్టింగ్, వ్యాక్సిన్ కేంద్రాలు మరియు మహమ్మారి సమయంలో రోజువారీ జీవితం కొనసాగించడం మీద అదనపు వనరులు మరియు సమాచారం అందిస్తుంది.
- CYSHCN సంబంధిత నిర్దిష్ట ప్రశ్నల కోసం, దయచేసి cyshcn@doh.wa.gov కి ఇమెయిల్ చేయండి.

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.